


మనం
కడప | అన్నమయ్య

## మాజీ ముఖ్యమంత్రిని కలిసిన ప్రవాసాంధ్రులు



ప్రొద్దుటూరు మార్చి 25 మనంన్యూస్: తాడేపల్లిలో వై.యస్. ఆర్. కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజా నేత వై.యస్.జగన్మోహన్ రెడ్డి కలిసిన కువైట్ NRI లు ఏ.వి. సుబ్బారెడ్డి, ఏ.వి. వంశీ రెడ్డి, ఏ.వి. జగన్ రెడ్డి, షేక్ షరీఫ్, మరియు ఖతర్ NRI మహమ్మద్ శుయెబ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా అధినాయకుడుని కలవడం ఆనందంగా ఉందని ఈ సువర్ణావకాశం కల్పించిన NRI గ్లోబల్ కన్వీనర్ ఆలూరి సాంబశివ రెడ్డి గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ కు ధన్యవాదాలు తెలిపారు. యిప్పుడు జరుగుతున్నటువంటి అమెరికా, ఇజ్రాయిల్, ఇరాన్ యుద్ధ వాతావరణంలో గల్ఫ్ లో ఉన్న తెలుగు వారి క్షేమ సమాచారం అడుగుతూ మన రాష్ట్రప్రభుత్వం ఏమైనా కేంద్ర ప్రభుత్వం తో మన తెలుగు వారిని రాష్ట్రాన్ని తీసుకొని వచేందుకు ఏమైనా ఏర్పాట్లు చేస్తున్నారా. మన రాష్ట్ర ప్రభుత్వ మంత్రులకు క్రికెట్, డ్రామాలు, నాటకాలు వేయడానికి తీరిక ఉంది కానీ రాష్ట్ర ప్రవాసాంధ్రులు పట్టించుకునేందుకు సమయం లేదని మీరు ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు రాష్యా ఉక్రెయిన్ యుద్ధ సమయంలో ఉక్రెయిన్లో చదువుకుంటున్న మన తెలుగు విద్యార్థులకు సురక్షితముగా తీసుకొని రావడం జరిగిందని వారు తెలిపారు..










# భక్తిశ్రద్ధలతో హరిద్రా ఘటనం

### శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి శుభారంభం



ఒంటిమిట్ట మార్చి 25(మనం న్యూస్) కడప జిల్లా ఒంటిమిట్టలోని ప్రసిద్ధ ప్రాచీన ఆలయం శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం పవిత్రమైన హరిద్ర ఘటనం కార్యక్రమంతో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమం బ్రహ్మోత్సవాలు మరియు శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవాలకు శ్రీకారం చుట్టే తొలి ఆచారంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు, శ్రీవారి సేవకులు, టీటీడీ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని పసుపు కొమ్ములను దంచే పవిత్ర కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

**ప్రాధాన్యం :**


హరిద్ర ఘటనంలో సిద్ధం చేసిన తాజా పసుపును స్వామివారికి నిర్వహించే స్నపన తిరుమంజనం కార్యక్రమంలో ఉపయోగిస్తారు. అలాగే శ్రీ సీతారాముల కల్యాణోత్సవానికి అవసరమైన తలంబ్రాలు సిద్ధం చేయడానికి కూడా దీనిని వినియోగిస్తారు.

**కార్యక్రమం విధానం :**

ముందుగా పసుపు కొమ్ములు ఇతర పరికరాలను గర్భాలయంలో ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. అనంతరం మహాలక్ష్మి ఆరాధన చేశారు. శ్రీ సూక్తం పఠనా నంతరం హరిద్ర ఘటనం నిర్వహించారు. పసుపు నూరిన తరువాత సమర్పణ చేసి తాంబూలం అందజేయడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో ఎ. ప్రశాంతి, డీఈ (ఎలక్ట్రికల్) సరస్వతి, పీఆర్ఓ ఎఫ్ఏసీ కుమారి నీలిమ, సూపరింటెండెంట్ హనుమంతయ్య, ఆలయ ఇన్స్పెక్టర్ నవీన్, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

మార్చి 27న ధ్వజారోహణంతో మహోత్సవాల ప్రారంభం



ఒంటిమిట్ట మార్చి 25(మనం న్యూస్) : ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయం వార్షిక బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. ఈ ఆలయం పురాతన, చారిత్రక ప్రాశస్త్యం కలిగినది. ఒకే శిలపై శ్రీ సీతారామ లక్ష్మణుల విగ్రహాలు ప్రతిష్ఠితమై ఉండటంతో ఒంటిమిట్టను "ఏకశిలా నగరం"గా కూడా పిలుస్తారు. మార్చి 26 నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాలకు గురువారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి పరివార దేవతలకు తిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం మూలవిరాట్టులకు వ్యాసాభిషేకం, ఆరాధన, అర్చనలు నిర్వహిస్తారు. సాయంత్రం 6 గంటల నుండి అర్చకుల వేదమంత్రోచ్చా రణల మధ్య అంకురార్పణ శాస్త్రోక్తంగా జరుగుతుంది. ఇందులో భాగంగా శ్రీ సీతారామ లక్ష్మణుల ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక వేదికపై కొలువుదీర్చి విష్వక్సేన పూజ, కలశ ప్రతిష్ట, కలశ పూజ, వాసుదేవ పుణ్యాహవచనం, కంకణధారణ నిర్వహిస్తారు. అనంతరం పుట్టమన్ను సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

**మార్చి 27న ధ్వజారోహణం**

మార్చి 27వ తేదీన ధ్వజారోహణంతో శ్రీ కోదండరామస్వామి వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభం కానున్నాయి. ఉదయం 9.30 నుండి 10.15 గంటల మధ్య వృషభ లగ్నంలో ధ్వజారోహణం జరుగనుంది. అదే రోజు ఉదయం 11 గంటలకు శ్రీరామనవమి ఆస్థానం, సాయంత్రం 4 గంటలకు శ్రీ పోతన జయంతి, కవిసమ్మేళనం నిర్వహించనున్నారు. రాత్రి 7 నుండి 9 గంటల వరకు శేష వాహనసేవపై స్వామి, అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు.

# బాధితులకు న్యాయం చేస్తూనే రైల్వే అండర్ బ్రిడ్జ్ నిర్మాణం పూర్తి చేస్తాం

రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణంపై సమగ్ర చర్చ
అభివృద్ధితో పాటు అందరికి మంచి చేసేలా నిర్ణయం
అధికారులు - బాధితులతో కీలక చర్చలు
రాజంపేట టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్‌రాజు





రాజంపేట మనం న్యూస్ మార్చి 25: రాజంపేట రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చర్యలు ఉంటాయని రాజంపేట టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. బుధవారం నాడు స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు రెవిన్యూ,ఆర్ అండ్ బీ రైల్వే,మున్సిపల్ అధికారులతో పాటు అండర్ బ్రిడ్జి వలన నష్టపోయే గృహ మరియు దుకాణదారులతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ రాజంపేటకు రైల్వే అండర్ బ్రిడ్జి ఎంతో ముఖ్యమని,అలాగే నష్టపోయే బాధితులను ఆదుకోవడం కూడా తమకు చాలా ముఖ్యమని,కాబట్టి నష్టపోయే ఇలా యజమానులకు నష్టపరిహారం అందిస్తూనే దుకాణదారులకు మున్సిపల్ పరిధిలోని స్థలాలలో ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు, అదేవిధంగా ఆయన మాట్లాడుతూ ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణంతో పాటు అందరికీ న్యాయం చేస్తామని చమర్తి జగన్ మోహన్ రాజు భరోసానిచ్చారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ భావన మాట్లాడుతూ వెంటనే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి కావలసిన ఎస్టిమేట్లు,అలాగే నష్టపోయే వారి జాబితాను తయారుచేసి వారికి అందించే నష్టపరిహారం వివరాలను,విధి విధానాలను తయారుచేసి నివేదికను అందజేయాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, ఆర్ యు బి బాధితులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పోలీసులకు, పాత్రికేయులకు హెల్మెట్లు అందజేసిన రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు








రాజంపేట మనం న్యూస్ మార్చి 25: కడప జిల్లా, రాజంపేట నియోజకవర్గం, రాజంపేట పట్టణంలోని పట్టణ పోలీస్ స్టేషన్ సమీపంలో నేడు జరిగిన కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాసరాజు పోలీసులకు, పాత్రికేయులకు మరియు యువకులకు హెల్మెట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ~~~ మనోజ్ రామ్నాథ్ హెగ్డే హాజరయ్యారు.

ఈ సందర్భంగా యల్లటూరు శ్రీనివాసరాజు గారు మాట్లాడుతూ, రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం, ట్రాఫిక్ నిబంధనల అమలుకు ప్రాధాన్యం ఇవ్వడం మరియు సామాజిక బాధ్యతలో భాగంగా ఈ హెల్మెట్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. పోలీసులు ప్రత్యేక డ్రైవ్‌లు మరియు ప్రచార కార్యక్రమాల ద్వారా హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో యువత చురుకుగా పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీసులకు, పాత్రికేయులకు, యువకులకు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ యల్లటూరు శ్రీనివాసరాజు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.


# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన టీటీడీ జేఈవో, జిల్లా ఎస్పీ



ఒంటిమిట్ట మార్చి 25(మనం న్యూస్) ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 1న నిర్వహించనున్న శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి విచ్చేసే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లను టీటీడీ జేఈవో వి. వీరబ్రహ్మం, జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్, సీవీఎస్వో మురళీకృష్ణలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా టీటీడీ మరియు జిల్లా అధికారులు బుధవారం ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయం, కళ్యాణ వేదిక వద్ద ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి కాన్వాయ్ ట్రయల్ రన్, సిఎం విడిది చేయనున్న టీటీడీ అతిథి గృహం, ఆలయ దర్శనం, వేద ఆశీర్వచనం తదితర అంశాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. అలాగే కళ్యాణ వేదిక వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్లు, గ్యాలరీలు, భక్తులకు అందించనున్న అన్నప్రసాదం కౌంటర్లను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమీక్ష సమావేశంలో జేఈవో మాట్లాడుతూ, శ్రీరామనవమి సందర్భంగా 50 నుండి 60 వేల మంది భక్తులు దర్శనానికి వచ్చే అవకాశం ఉన్నందున భక్తులందరికీ రుచికరమైన అన్నప్రసాదం అందించాలని, పానకం, వడపప్పు తప్పనిసరిగా అందించాలని ఆదేశించారు.

ఆలయంలో ఎండ వేడిమి నుండి భక్తులకు ఉపశమనం కలిగించేందుకు నిరంతరం నీటిని పిచికారి చేయాలని సూచించారు. అలాగే కళ్యాణ వేదికకు విచ్చేసే ప్రతి భక్తునికి వాటర్ బాటిళ్లు అందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ, సుమారు 3000 మంది పోలీసులతో జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. భక్తులకు పార్కింగ్ విషయంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా సమగ్ర ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సీఈ టి.వి. సత్యనారాయణ, ఎస్ఈ మనోహరం, ఎస్ఈ (ఎలక్ట్రికల్) వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఈవోలు ఎ. ప్రశాంతి, ఎ. శివప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ & కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి





రైల్వేకోడూరు, మార్చి 25, మనం న్యూస్ :తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండల పరిధిలోని మైసూరు వారి పల్లి గ్రామపంచాయతీ లోని సురపు రాజు పల్లి లో బుధవారం రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిపి బాధ్యులు మరియు కూడా చైర్మన్ ముక్క రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన మూడో విడత అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా రైతన్న మీకోసం కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటగా సురపు రాజు పల్లి లోని అన్ని గృహాలకు కూటమి నాయకులతో కలిసి ముక్కా రూపానంద రెడ్డి రైతన్న మీకోసం కార్యక్రమానికి సంబంధించి కరపత్రాలను ప్రజలకు ఇస్తూ రైతన్న కోసం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది.ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రైతుల సంక్షేమం, అభివృద్ధి పై అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఇటీవల అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా మూడవ విడత నిధులను విడుదల చేసి వారి ఖాతాలో నేరుగా జమ చేసి కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతిగా నిరూపించడం జరిగిందని తెలియజేస్తూ అంతే కాకుండా భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో రైతుల అభివృద్ధికి పలు సంక్షేమ కార్యక్రమాలు సమతూవద్దంగా అమలవుతున్నాయని కూటమి ప్రభుత్వం సమన్వయంతో రైతులకు ఇంతవరకు లభించని స్థాయిలో ప్రయోజనాలు అందడం జరిగిందని భవిష్యత్తులో కూడా రైతన్నల కోసం మరిన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించుటకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, కూటమి నాయకులు ,కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆర్థికాభివృద్ధి వేగవంతం చేయడంలో జీఎస్టీ 2.0 కీలక పాత్ర

## వైవీయూ ఎంబీఏ జాతీయ సదస్సు ముగింపు సభలో ప్రొఫెసర్ పి రఘునాథరెడ్డి





కడప మార్చి 25(మనం న్యూస్) డిజిటల్ పన్ను వ్యవస్థ, పారదర్శకత, ఆర్థికాభివృద్ధి వేగవంతం చేయడంలో జీఎస్టీ 2.0 కీలక పాత్ర పోషిస్తుందని తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం మేనేజ్మెంట్ స్టడీస్ విభాగాధిపతి ప్రొఫెసర్ పి రఘునాథరెడ్డి అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఎంబీఏ శాఖ ఆధ్వర్యంలో "నెక్స్ట్ జన్ జీఎస్టీ సంస్కరణలు (జీఎస్టీ 2.0): దక్షిణ భారత రాష్ట్రాల్లో స్థోమత, ఉపాధి, ఆరోగ్యం, స్థిరత్వం , వికసిత్ భారత్ పై ప్రభావం (జిఎస్టి ఏ ఈ హెచ్ ఎస్-2కె26)" అనే అంశంపై రెండు రోజుల జాతీయ సెమినార్ ను బుధవారం సెషన్స్ అనంతరం సాయంత్రం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్ భారతీయ సామాజిక శాస్త్ర పరిశోధనా మండలి సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ పి. రాఘునాథ రెడ్డి మాట్లాడుతూ జిఎస్టి 2.0 భారత ఆర్థిక వ్యవస్థలో గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలకు పన్ను సరళీకరణ ద్వారా ప్రయోజనం కలుగుతుందని, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, స్టార్టప్‌లు, యువ పారిశ్రామికవేత్తలకు కొత్త అవకాశాలు ఏర్పడతాయన్నారు. రైతులు, వ్యవసాయ రంగం మరియు అగ్రిటెక్ స్టార్టప్‌లకు కూడా జిఎస్టి 2.0 ద్వారా అభివృద్ధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు.

ఈ జాతీయ సదస్సుకు అరుణాచల్ ప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, పుదుచ్చేరి రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి 50కి పైగా పరిశోధన పత్రాలు సమర్పించారు. వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొని జీఎస్టీ 2.0 పై తమ పరిశోధన ఫలితాలను పంచుకున్నారు.

ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. పద్మ మాట్లాడుతూ ఇటువంటి జాతీయ సదస్సులు పరిశోధనాభివృద్ధికి ఎంతో దోహదపడతాయన్నారు. వస్తు సేవల పన్ను సంస్కరణలు దేశ ఆర్థికాభివృద్ధికి ముఖ్యమైన అడుగని తెలిపారు. సదస్సులు అర్థవంతంగా సాగాయని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేశారు. సదస్సుకు కన్వీనర్‌గా వ్యవహరించిన డా. పి. సరిత మాట్లాడుతూ రెండు రోజుల పాటు నిర్వహించిన సాంకేతిక సెషన్లు విజయవంతంగా జరిగాయని తెలిపారు. దేశవ్యాప్తంగా పాల్గొన్న పరిశోధకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న పరిశోధకులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. చివరగా కన్వీనర్ డా. పి. సరిత ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు మరియు ఆహ్వానితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట ధ్వజారోహణానికి పవిత్ర విష్ణు దర్భ సమర్పణ





ఒంటిమిట్ట మార్చి 25 (మనం న్యూస్) : కడప జిల్లా ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయం లో మార్చి 27న నిర్వహించనున్న ధ్వజారోహణ కార్యక్రమానికి ఉపయోగించే పవిత్ర విష్ణు దర్భతో తయారు చేసిన దర్భ మత్తు మరియు తాడును బుధ వారం ఘనంగా ఆలయ అధికారులకు సమర్పించారు. టీటీడీ అటవీశాఖ అధికారులు ఈ పవిత్ర దర్భను ఆలయ అధికారులకు అందజేశారు.

# కామాక్షి సిద్దేశ్వర స్వామి వార్ల ఆశీస్సులు ప్రజలందరికీ అందాలి

### కామాక్షి సిద్దేశ్వర స్వామి వార్ల ప్రతిష్ట మహోత్సవం లో శ్రీకాంత్ రెడ్డి

కలకడ మండలం బాలయగారిపల్లె గ్రామంలో జరికోన లో నూతనంగా నిర్మింపచేసిన శ్రీ కామక్షమ్మ మరియు సిద్దేశ్వర స్వామి విగ్రాజ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా బుధవారం జరిగిన పూజా కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డి కి కార్యక్రమ నిర్వాహకులు, ధర్మకర్త తిప్పారెడ్డి, కమలాకర్ రెడ్డి లు ఆత్మీయ స్వాగతం పలికి ఆయన చేత పూజా కార్యక్రమాలు నిర్వహింపచేసి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ కామాక్షమ్మ , సిద్దేశ్వర స్వామి ఆలయాన్ని అద్భుత శిల్ప కళా నైపుణ్యంతో నిర్మింప చేయడం అభినందనీయం, ఆదర్శనీయమన్నారు. కామాక్షమ్మ, సిద్దేశ్వర స్వామి వార్ల ఆశీస్సులు ప్రజలందరికీ అందాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి స్టేట్ ఎక్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు ఆవుల విష్ణు వర్ధన్ రెడ్డి,అఖిల భారత పంచాయతీ పరిషత్ కార్యదర్శి చిదంబర్ రెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి, లక్కిరెడ్డిపల్లె ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి,మండల జేసీఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణా రెడ్డి, ట్రైకార్ మాజీ చైర్మన్ గుండా సురేంద్ర, జిల్లా కార్యదర్శి మల్లికార్జున రెడ్డి, చిన్నమండెం బాబు రెడ్డి, రామాపురం వైస్ ఎంపిపి రవి శంకర్ రెడ్డి ,వివి ప్రతాప్ రెడ్డి, సర్పంచ్ దండు నాగభూషన్ రెడ్డి, ఎంపిటిసి శ్రీధర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి,సహదేవ, గుట్టపల్లె నరసింహా రెడ్డి,తిక్కం ఆనంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్ట్రార్ బాధ్యతలు స్వీకరణ



ముద్దనూరు, మార్చి, 25, (మనం న్యూస్): మండల సబ్ రిజిస్ట్రార్ గా చిత్తూరు జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న నళిని పదోన్నతిపై సబ్ రిజిస్ట్రార్ గా బుధవారం బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న వెంకటరత్నమ్మ పదవీరమణ చెందడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పదోన్నతి పై సబ్ రిజిస్టర్ గా విధుల్లో చేరినట్లు వివరించారు. మండల ప్రజలకు అందుబాటులో ఉండి పెండింగ్లో ఉన్న రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరగా పరిష్కరించి క్రయవిక్రయాలలో ఎటువంటి అవకతవకలు లేకుండా పనిచేస్తామన్నారు. రైతులు వారి రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో ఏవైనా సమస్యలు ఉంటే కార్యాలయ సిబ్బందిని సంప్రదించి సమస్యలు పరిష్కరించుకోవాలని బయట దళారులను నమ్మి మోసపోవద్దని కోరారు.

## పది పరీక్ష కేంద్రాలను పరిశీలించిన సిఐ



ముద్దనూరు, మార్చి, 25, (మనం న్యూస్): పట్టణ పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో పదవ తరగతి పరీక్ష కేంద్రాలను బుధవారం సిఐ నగేష్ బాబు నపరిశీలించి, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా సిబ్బంది ప్రటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాల ఆవరణలో 144 సెక్షన్ అమల్లో ఉండడం వలన ఎలాంటి అలజడలకు తావు లేకుండా సిబ్బంది పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన -విఆర్డిఎస్ సురేంద్రారెడ్డి



వీరబల్లి మనం మార్చ్ 25 కడప జిల్లా.: పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎస్డికెఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు విఆర్డిఎస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సురేంద్రారెడ్డి అన్నారు. వీరబల్లి మండల చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి వచ్చిన దాదాపు 70 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 22మందికి ఆపరేషన్ అవసరమున్నట్లు ఆసుపత్రి కోఆర్డినేటర్ సంజయ్ తెలిపారు.కంటిలో శుక్లాలు ఉండి కంటి చూపు మందగించి ఆపరేషన్ అవసరం ఉన్న 22 మందిని ప్రత్యేక బస్సులో కడప పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించామని, వారికి బుధవారం ఉచితంగా కాటరక్ట్ ఆపరేషన్ చేయిస్తామని, 30 మందికి కళ్లద్దాలు ఉచితంగా ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ రవిశేఖర్ రెడ్డి, అధ్యాపకులు రమణ, గీత,అంజలి,ఎన్ఎస్ఎస్ విద్యార్థులు హాస్పిటల్ సిబ్బంది నందిని, ఉష , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉపాధి హామీ పథకం 20వ విడత సామాజిక తనిఖీ

చిట్వేలి మార్చి 25 మనం న్యూస్ ప్రతినిధి: మండల పరిధిలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో గురువారం ప్రజావేదిక నిర్వహించడం జరుగుతుందని మండల ఎంపీడీవో కే.శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం 20వ విడత సామాజిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఇతర సచివాలయ సిబ్బంది, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ఉపాధి హామీ శ్రామికులు, పాల్గొనాలని పిలుపునిచ్చారు.